# భారత్ కు చెందిన మూడు పురాతన వస్తువులను వెనక్కి ఇచ్చిన ఆస్ట్రేలియా నేషనల్ గేలరి

జనవరి 16, 2017

గత కొన్ని సంవత్సరాలలో అక్రమంగా దేశం నుండి బయటకు పంపిన భారతీయ సాంస్కృతిక వస్తువులు, USA, UK మరియు ఆస్ట్రేలియాలతో సహ అనేక దేశాలలో ఈ మధ్య కాలంలో బయటపడటం జరిగింది. అటువంటి సమాచారం భారత ప్రభుత్వ దృష్టికి వచ్చిన వెంటనే, ఆ కళా సంపదలను ఆ దేశాల నుండి స్వదేశానికి వెనక్కి రప్పించడం జరుగుతున్నది. అయితే, ఈ స్వదేశానికి వెనక్కి తీసుకువచ్చే కార్యక్రమం గౌరవనీయులైన ప్రధాన మంత్రి మరియు సాంస్కృతిక మంత్రి వారి చొరవతో ఇటీవల ఊపందుకుంది.

అక్రమంగా భారత్ నుండి ఎగుమతి చేయబడి, ప్రస్తుతం తమ స్వాధీనం లో వున్న, కొన్ని పురాతన వస్తువులను భారత్ కు వెనక్కి ఇవ్వడానికి ఆస్ట్రేలియా నేషనల్ గేలరి సుముఖత చూపింది. ఆ తరువాత, 12-13 సెప్టెంబర్ 2015 లలో ఆర్కేయోలోజికల్ సర్వే ఆఫ్ ఇండియా నుండి పురాతత్వ శాస్త్రజ్ఞుల బృందం ఈ వస్తువులను పరీక్షించటానికి NGA సందర్శించింది. ఈ బృందం రెండు వస్తువులను పరీక్షించింది – అవి, తమిళ్ నాడు నుండి ఒక ప్రత్యాంగిర రాతి ప్రతిమ మరియు ఆంధ్ర ప్రదేశ్ నుండి బుద్ధుని శిష్యులను చూపే ఒక మార్బుల్ ఫలకం. ఈ రెండు వస్తువులు కూడా నిజమైనవని కనుగొన్నారు. జనవరి 2016 లో సందర్శించిన ఆర్కేయోలోజికల్ సర్వే ఆఫ్ ఇండియా నుండి వెళ్ళిన పురాతత్వ శాస్త్రజ్ఞుల బృందం, మథుర ప్రాంతం నుండి వచ్చిన బుద్ధుని రాతి ప్రతిమ నిజమైనదని కనుగొన్నది.

క్యాన్బెరా లోని భారత హై కమిషన్ తో సంప్రదింపులతో ఈ వస్తువులను వెనక్కి తెచ్చే ప్రక్రియ జరిగింది. ఆ తరువాత, 19 సెప్టెంబర్ 2016 న NGA క్యాన్బెరా లో జరిగిన రిపాట్రియేషన్ కార్యక్రమం లో NGA, క్యాన్బెరా ఈ మూడు వస్తువులను భారత సాంస్కృతిక మంత్రికి అప్పగించారు. ఈ ఆబ్జెక్టులు 7 డిసెంబర్ 2016 న భారత్ కు చేరాయి మరియు ప్రస్తుతం న్యూ ఢిల్లీ పురానా కిల్ల లోని కేంద్రీయ పురాతన వస్తువుల సేకరణ లో వుంచబడ్డాయి.

ఈ మూడు వస్తువులను న్యూ ఢిల్లీ లోని నేషనల్ మ్యూజియం లో ప్రదర్శించాలని సాంస్కృతిక మంత్రాలయం నిర్ణయించింది. ఈ మూడు వస్తువులలో ఒకటి అనగా ప్రత్యాంగిర ప్రతిమ తమిళ్ నాడు పోలీసు విగ్రహ విభాగం వారు విచారిస్తున్న కేస్ సంబంధిత వస్తువు కాబట్టి, దాన్ని తాత్కాలికంగా నేషనల్ మ్యూజియం లో ప్రదర్శించిన తరువాత వారికి అప్పగిస్తారు.

అనేక దేశాలలో తమ రాయబార కార్యాలయాల ద్వారా భారత ప్రభుత్వం అక్రమంగా ఎగుమతి చేయబడ్డ భారత పురాతన వస్తువుల కేసులను పర్యవేక్షిస్తున్నది. ఈ పోగొట్టుకున్న సంస్కృతిక సంపదను తమ స్వస్థలానికి తేవడానికి తమ చర్యలు సహాయపడతాయని ప్రభుత్వం ఆశిస్తున్నది.

తిరిగి ఇవ్వబడ్డ ఈ మూడు విగ్రహాల వివరాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి:

1. మథుర ప్రాంతం నుండి వచ్చిన కూర్చున్న బుద్ధుని ప్రతిమ:

ఈ ప్రతిమ, మథుర ప్రాంతములో శిల్పాల తయారీకి ఉపయోగించే, ఎర్ర ఇసుక రాయి తో తయారు చేయబడింది. అభయ ముద్ర లో కూర్చున్న బుద్ధున్ని ఈ ప్రతిమ చూపిస్తుంది. పాక్షికంగా విరిగిన కుడి డొల్ల చేయి మరియు కుడి భుజం తప్ప, ఈ శిల్పం పూర్తిగా వుంది. ఏకాంశిక సంఘటి ధరించి పద్మాసనం లో కూర్చునట్లుగా బుద్ధుడు చూపబడ్డాడు. ఉర్ణ అనగా రింగుల శిరోజాలతో, పొడవైన చెవులతో, ఉష్ణీశ తో వున్న ఆయన తన ముఖములో ధ్యాన భావము తో చూపబడ్డాడు. ప్రతిమ శిల్ప శైలిని బట్టి ఇది మొదటి శతాబ్దం AD చివర లో మొదటి కుషాన కాలానికి చెందుతుంది.

2. అమరావతి ప్రాంతము నుండి వచ్చిన బుద్దిస్ట్ పానెల్:

స్తూపాన్ని అలకరించుకున్న ఈ పురాతత్వ వస్తువు సున్నపురాయి తో (దాదాపు డ్రమ్ శ్లాబ్) తయారు చేయబడింది మరియు 96.5 x 106.7 x 12.7 cm కొలతలతో వున్నది. పానెల్ లో సింహాసనం మీద వుంచిన ఏదో బుద్దిస్ట్ చిహ్నం (పైన పగిలిపోవటంతో కనబడుటలేదు, చైత్య వృక్ష

ఆయివుండచ్చు), యొక్క పూజ మరియు దాని కింద బుద్ధుని పాదాలు చూపబడ్డాయి. మధ్యలో వున్న ఈ ఆబ్జెక్ట్ రెండు వైపుల భక్తుల జంట వున్నారు. రెండు వైపులా మొదట పురుష భక్తులు వారి వెనక స్త్రీలు చూపబడ్డారు. వారి చేతుల్లో పూల పాత్రలు లేక పూల దండాలు సమర్పణకు వున్నాయి. ఈ శిల్పం ఆంధ్ర శిల్ప కళకు చెప్పుకోదగిన ఉదాహరణ మరియు ఆ ప్రాంతములో మూడవ శతాబ్దము AD శాతవాహన కాలానికి చెందుతుంది. ఆంధ్ర ప్రదేశ్ లోని చందవరం (ప్రకాశం జిల్లా) లో 1970 లలో బుద్దిస్ట్ స్తూప త్రవ్వకాలలో ఇది బయటపడింది.

3. తమిళ్ నాడు నుండి వచ్చిన ప్రత్యాంగిర ప్రతిమ:

125.1 x 55.9 x 30.5 cm కొలతలున్న ఈ ప్రతిమ గ్రే కలర్ గ్రనైట్ రాయితో చేయబడింది. తెగిపోయిన ఎడమ క్రింది చేయి తప్ప, ఈ ప్రతిమ పూర్తిగా వుంది. ఈ ప్రతిమలో చూపబడ్డ దేవత స్త్రీ తత్త్వమైన నరసింహ దేవుని తాంత్రిక్ దేవత నరసింహి. సాధనమాల ద్వారా కూడా ఆమెను ఆహ్వానిస్తారు. గర్జిస్తున్న మరియు కోపంతో వున్న సింహం తల ఆమె శిరస్సుగా వుండగా, శరీరం స్త్రీ లాగా వుంటుంది. ఆమె శిరస్సు నుండి మంటలు వస్తునట్లు చూపబడింది. ఈ శిల్పం తరువాతి కాలం చోళ శిల్పకళ కు చెప్పుకోదగిన ఉదాహరణ మరియు 13వ శతాబ్దానికి చెందినది. దీనిని దొంగింలించకముందు, ఈ ప్రతిమ చెన్నై కు దగ్గరిలో వున్న వృద్ధచలం గుడిలో పూజలందుకునేది.

న్యూ ఢిల్లీ
జనవరి 16, 2017